**అమృత్‌కిరణ్ అమెరికా తెలుగు సంఘం సంయుక్తంగా నిర్వహించిన కథలపోటీలలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ**

# సలహా

-ఎమ్.సి శివశంకరశాస్త్రి

ఉత్తమ పోలీస్ ఆఫీసర్‌గా రెండుసార్లు రాష్ట్రస్థాయి అవార్డులందుకున్న పవన్‌కుమార్ విధినిర్వహణలో తన కుశాగ్రబుద్ధి మరింత కనబరుస్తూ ఇటీవలే క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ బ్యూరోలో ఉన్నతాధికారిగా ప్రమోషనందు కోవటంతో స్కూటర్ స్థాయినుంచి మారుతీ లెవల్‌కు చేరుకున్నాడు.

నిత్యకృత్యంగా ఇంట పదింటకంతా భోజన కార్య క్రమం ముగించుకుని తిన్నగా ఆఫీసుకెళ్ళి తన విధుల్ని జాగ్రత్తగా నిర్వర్తించుకుని మళ్ళీ సాయంత్రం ఇంటికి తిరిగొచ్చాక కాసేపు భార్యాపిల్లలతో హాయిగా కాలక్షేపం చేయడం, అనంతరం భోజనాలయ్యాక దేశ విదేశాల అపరాధ పరిశోధనల్ని పరిశీలిస్తూ కొంగ్రొత్త విషయాలను తెలుసుకోవటం వంటి క్రమబద్ధమైన అలవాట్లు తప్ప ఇతరత్రా ఏ వ్యాసంగమూ లేదతనికి.

పవన్‌కుమార్ రైల్వే క్రాసింగ్ దగ్గరి కొచ్చేసరికి గేట్‌వేసుంది. ఇబ్బంది ఫీలవుతూ కారాపి జేబులోంచి సిగరెట్‌తీసి వెలిగించాడు.

"కుంటోన్ని బాబయ్యా! దరమపెబువులు దరమం సేయండి బాబూ!" కారు దగ్గరికొచ్చి దీనంగా యాచించాడో ముష్టివాడు.

వాడికేసి ఎగాదిగా చూశాడు పవన్‌కుమార్.

ఊసబారి ఎగుడుదిగుడుగా ఉన్న కుంటికాలికి తోడు గూని కూడా ఉన్న ఆ అష్టావక్రుది వాలకం చూడగానే "అయ్యో!" అనిపించింది. చొక్కా జేబులోకి చేయివేయ గానే వాడి అదృష్టంకొద్దీ చేతికి రూపాయిబిళ్ళే వచ్చింది. దాన్ని వాడి చేతిలో ఉన్న చిప్పలో పడేశాడు.

రూపాయబిళ్ళ చిప్పలో పడగానే చట్టున దాన్ని చేతికందుకుని కళ్ళు ఆ రూపాయిబిళ్ళంతేసి చేసుకుని దాన్నటూ, ఇటూ ఓ రెండుసార్లు తిప్పిచూసి తెగసంబరంగా "దరమ పెబువులు పది కాలాల పాటు సల్లగా బతకండి బాబయ్యా!" అంటూ కారు నలా కుడిచేత్తో తాకి కళ్ళ కద్దుకున్నాడు.

ఈలోగా బండెళ్ళిపోయింది.

ముష్టోడు కుంటుకుంటూ మెల్లిగా ముందుకెళ్ళి పోయాడు.

గేట్ ఓపెనవగానే తూనీరీగలా కారు రివ్వున ముందు కు దూసుకు పోయింది.

మళ్ళీ మర్నాడు కారు రైల్వేగేట్ దగ్గరికొచ్చేసరికి గేట్‌వేసుంది.

"భగవాన్! రోజూ ఇదో తలనొప్పయి పోయిందేం స్వామీ! ఇలా అస్తమానుగేటు పడుతూండటవల్ల ట్రాఫిక్




జామయిపోయి జనావళికి విపరీతమయిన అసౌకర్యంగా ఉంటోంది. దీన్ని పత్రికలకెక్కించి ఏకి పడేస్తేగాని ప్రభుత్వదృష్టికెళ్ళి పై ఓవర్ బ్రిడ్జి కట్టేలా లేరు."

తనలో తాననుకుంటూ సిగరెట్‌తీసి అంటించ బోయాడు పవన్ కుమార్.

ఇంతలో ఆ ముష్టివాడొచ్చి యధాలాపంగా యాచించాడు. జేబులోంచి ప్రత్యేకంగా రూపాయిబిళ్ళే తీసి వాడి చిప్పలో వేశాడు.

ఇలా చాలాకాలం దొర్లిపోయింది.

★ ★ ★

ఓ కేసు విషయమై యదార్థం సేకరించేందుకై శ్రీకాకుళం వెళ్ళి అక్కడినుంచీ అటే రాయలసీమలోని కడప, అనంతపురంజిల్లాలకు వెళ్ళిన సి.ఐ.బి. ఆఫీసర్ పవన్‌కుమార్ పనులన్నీ అవజేసుకుని మళ్ళీ హైదరాబాదు తిరిగొచ్చేసిరిగి దాదాపు నెలన్నర దాటిపోయింది.

నగరానికొచ్చాక గానుగచక్రం పోలిన దినచర్య మళ్ళీ మొదలై ఉదయం పదింటికల్లా భోంచేసుకుని ఆఫీసుకు బయల్దేరాడు. అంతకు ముందెప్పుడేసుందో ఏమోగానీ హనుమంతుడితోక, ద్రౌపదికోక గుర్తుకొచ్చేలా రైల్వేగేటు కిరుపక్కలా వాహనాలు విపరీతంగా బారులు తీరున్నాయి.

కారాపి సిగరెట్ వెలిగించాక పూర్వపు అలవాటు మేరకు ముష్టి వాడికోసం చూశాడు.

అతడి ఛాయల్లేవు.

మనస్సదోళ్లా అయిపోయి మరోసారి చుట్టూ కలియజూశాడు కానీ ప్రయోజనం లేకపోయింది.

"ఇంతకీ ఆ ముష్టివాడేమయిపోయినట్టు? ఎక్కడికయినా వెళ్ళాడా?? ఏదేని యాక్సిడెంట్‌లేక మరేదయినా రోగమొచ్చిగానీ..!"

పలుకోణాల్లో తనుకుతానుగా ప్రశ్నించు కుంటూ ఆలోచిస్తూండగా గూడ్సు బండెళ్ళిపోయింది.

గేట్ ఓపెనవగానే కారు స్టార్ట్‌చేసి ముందుకెళ్తూన్నాడు గాని పవన్‌కుమార్ చూపులు మాత్రం ఆ ముష్టివాడినే గాలిస్తున్నాయి.

గేటుదాటి దాదాపో అరకిలోమీటర్ దూరం పోయాక మెయిన్ రోడ్డుకి కుడివైపున కొద్దియడంగా ఉన్న ఓ వేపచెట్టుకు అనుకునివున్న బడ్డీకొట్టు లాంటి ఓ దుకాణంకేసి అప్రయత్నంగా చూపులు మళ్ళాయి.

అంతే! తిన్నగా కారు అటువేపు పోనిచ్చాడు. కొద్ది దూరంలో కారాపి హారన్ నొక్కాడు.

దుకాణంలో కూచుని తన పనిలో నిమగ్నుడై ఉన్న ఆ వ్యక్తి చేస్తోన్న పనాపి తలెత్తి చూసి అప్రయత్నంగా చేతులో జోడిస్తూ...

"రండి బాబయ్యా! రండి" చిరునవ్వుతో ఆహ్వానిస్తూ మెల్లగా లేవబోయాడు.

"ఫర్వాలేదులే కూచో. అవునుగానీ... ఏంటయ్యా ఇదంతా?" కారు దగ్గరికి తీసుకెళ్ళి అడిగాడు.

చిరునవ్వు నవ్వాడతను.

"ఎప్పటున్నంచీ మొదలెట్టావీపని?" కారుదిగి అతని దగ్గరికెళ్తూ అడిగాడు పవన్‌కుమార్.

"ఓ రెండు వారాలయింది బాబయ్యా!" సంతోషంగా

## నా గురించి నాలుగు మాటలు



పేరు: యం.సి. శివశంకరశాస్త్రి

జన్మస్థలం: అనంతపురంజిల్లా గుత్తి తాలూకాలోని మాముదూరు గ్రామం

ప్రస్తుతం: పబ్లిక్ రంగ సంస్థ హెచ్.ఎం.టి, హైదరాబాదు ల్యాంప్స్ డివిజన్ గ్లాస్ మెకానికల్ మెయింటెనెన్స్‌లో డిప్యూటీ ఇంజనీర్.

అనుభవం: బాలసాహిత్యం, వ్యాసరచనా వ్యాసంగాల్లో ప్రవేశముంది. వందపై చిలుకు వ్యాసాలు అన్ని దిన, వార, మా పత్రికల్లోనూ ప్రచురింపబడ్డాయి. అచ్చయిన కథల సంఖ్య ముప్పయి దాటాయి. జాగృతి హాస్యకథల పోటీలో తృతీయ బహుమతి, అమృత్‌కిరణ్ కథలపోటీలో కన్సొలేషన్ బహుమతి లభించాయి.

-యం.సి. శివశంకరశాస్త్రి

చెప్పాడు.

"శభాస్! మరి ఈ షాపూగట్రా ఎలా పెట్టగలిగావు? పెట్టుబడి ఎవరిచ్చారు?"

ఈ ప్రశ్నకు వేదాంతిలా నవ్వాడతను.

"ఫర్వాలేదులే చెప్పు. అడుక్కున్న డబ్బులు కూడబెట్టుకుని ఈ షాపు ఓపెన్ చేశావా?" చిరునవ్వుతో ప్రశ్న.

"లేదు బాబయ్యా! రోజూ ఆ రైలుగేటుకాడే అడుక్కుతినే నాకు రైలుగేటు కాపలాదారు శంకరయ్యతో బాగా పరిచయమేర్పడింది. ఒకనాడాయన నాతో సరదాగా మాట్లాడుతూ మాటలమధ్యలో 'పెదయ్యా! రోజూ ఇట్టా అడుక్కుతింటూ పెతొక్కరితోనూ 'ఒరే! తురే!' అనిపించు కుంటూ తిండి తినటంకంటే నీకు సేతనైన పనేదయినా సేసుకుని కలోఅంబలో తాగి బతికితే ఎంతబాగుంటాదో ఆలోసించుకో' అన్నాడు."


సామాన్యుడైన ఓ గేట్‌కీపర్ బుర్రలో ఇంతమంచి ఆలోచన కల్గినందుకు పవన్‌కుమార్‌కి ఆశ్చర్యం కల్గింది.

"ఆ తర్వాత?" అడిగాడు.

"కుంటిముండాకొడుకుని, పైగా గూనోన్ని నేనేంపని సేయగలనయ్యా?... అయినా ఈ రోజుల్లో ఏపని చేయాలన్నా సేతిలో లచ్చిందేవి లేనిదే ఏదీ సేయలేం గదా" అన్నాను.

అందుకాయన నవ్వి నువ్వే పనిసేయగలవో సెప్పు. నేను పూసీవుండి నీకు బ్యాంకీలో కొంత అప్పిప్పిస్తాను. దాన్ని కిస్తీలవారిగా తీర్చుకుందువుగానీ" అన్నాడు.

నా సిన్నతనంలో మా నాయన సెప్పులు కుట్టేవాడు. నేనాయనకి ఆసరిగా వుంటూ సెప్పులు కుట్టడం నేర్చుకున్నాను. కాబట్టి "సెప్పులుకుట్టే పనయితే సేయగల"




బి. సుధీర్, బి-39/15, లాబ్ క్వార్టర్స్, కాంచన్‌బాగ్, హైదరాబాద్ - 500 258.

నని సెప్పాను.

"ఆ మాత్రం పని సేయగలిగితే సాలు" అని సెప్పి ఆ దరమాత్ముడే తనకి తెలిసినోల్ల ద్వారా కాగితాల పనంతా పూర్తి సేయించి తనే పూసీ ఉండి ఐదువేలు అప్పిప్పించేడు' కృతజ్ఞతాభావంతో చెప్పి అప్రయత్నంగా చేతులు జోడించాడు.

అతనిలో కల్గిన మార్పుకు ఓ ప్రక్క ఆశ్చర్యం. మరోవైపు ఆనందం రెండూ మేళవించే సరికి బొమ్మలా నిలబడిపోయాడు పవన్‌కుమార్.

ఇద్దరి మధ్యా ఓ నిముషంపాటు నిశ్శబ్దం తాండవించింది.

"అయితే ఇకముందు అడుక్కుతిననంటావు? అంతేనా?" నిశ్శబ్దత ఛేదిస్తూ పవన్‌ప్రశ్న.

"మన్నించండి బాబయ్యా! ఇక ఆ పాడుబతుకు గరించి గుర్తుసేయకండి. సెమటోడ్చి సంపాదించుకుతినే బువ్వ వొంటికి పట్టినట్టు మరేదీ ఉండదని తెలిసిపోయిందిప్పుడు" చిరునవ్వుతో చెప్పి పవన్‌కళ్ళల్లోకి సూటిగా చూశాడీసారి.

"చాలా సంతోషమయ్యా! జాగ్రత్తగా పనిచేసుకో... ఇకనే వెళ్ళొస్తా" చెప్పి కారెక్కబోయాడు.

"బాబయ్యా!" వినపడీ వినపడనట్టు పిలిచి మెల్లిగాలేచి కారు దగ్గరికొచ్చాడు.

ప్రశ్నార్థకంగా అతనికేసి చూశాడు సి.ఐ.బి. ఆఫీసర్ పవన్‌కుమార్.

"తమరేమీ అనుకోనంటే...!" నసుగుతూ అన్నాను.

"ఫర్వాలేదు చెప్పు- డబ్బులేమయినా కావాలా?"


"డబ్బా! దస్కం ఏమీ వొద్దుగాని తమరు కోప్పడనంటే ఓ సిన్నమాట సెప్పాలని ఉంది" భయపడుతూ ఓ అడుగు వెనక్కివేసి మెల్లిగా అన్నాడీసారి.

"ఏమిటది?"

"మీది శాలా జాలిగుండె బాబయ్యా! నామీద జాలి సూపినట్టుగా తక్కినోళ్ళమీదకూడా జాలి సూపెట్టి దేశంలో ముష్టోల్లని మాత్రం పెంచి పోసించకండి. అడుక్కుతినే వాళ్ళు కనబడితే 'కష్టంసేసి బతుకండిరా' అని గట్టిగా అరిసి బుద్దిసెప్పి పంపండి" అంటూ చేతులు జోడించాడు.


"ఒకప్పుడు ముష్టెత్తుకుతిని బతికి నోడు నేడు రెక్కల కష్టంతో జీవిస్తూ దేశంలో ముష్టివాళ్ళను పెంచకండని చెప్పేస్థాయికి ఎదిగాడంటే ఎంతో గర్వపడాలి. స్వయం ఉపాధికి మించింది మరొకటి లేదన్న సత్యాన్ని ఋజువు చేశాడితను" మనసులోనే ఆ శ్రమజీవిని అభినందించి కారు స్టార్టు చేశాడు సి.ఐ.బి. ఆఫీసర్ పవన్‌కుమార్.


యం. సి. శివశంకరశాస్త్రి
డిప్యూటీ ఇంజనీర్
డబ్ల్యు - 205. హెచ్.ఎం.టి. (పోస్ట్)
హైదరాబాద్ - 500 854.

ప్రియా!
ఊహల కందని
నీ చిరునవ్వు-
జాలువారిన మధుర
క్షణములో నేనేమని
చెప్పనులే-
ఈ ముఖములోని
ప్రతిబింబము-
చంద్రకాంతి వలే ప్రకాశిస్తుంది.
నీ నిషా కళ్ళలోని ఆ హుషారు
నన్ను మేల్కొల్పింది.
నేను పేదనైతిని
నాప్రేమ తెలుపుటకు-
నీవు వస్తావనే నిరీక్షణలో-
క్షణమొక యుగంగా
గడుపుతున్నాను.


-యల్. చంద్రమోహన్,
సన్ ఆఫ్: సాయిలు,
మిట్టాపల్లి (పోస్ట్),
డిచ్‌పల్లి (మండలం),
నిజామాబాద్ (జిల్లా).


ఎల్డి సంతోష్,(కార్టూనిస్ట్), ఇంటి నెం. 3-6-62, కముదుపెంట, పంచాయతి చింత, కోరుట్ల కరీంనగర్